www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 7 డిసెంబర్ 2025



క్రీడల్లో రామానుజన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

స్థానిక శ్రీనివాస రామానుజన్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపారని హెచ్‌ఎం పికెఎన్.సత్యవతి తెలిపారు. ఎమ్.సంజయ్ కుమార్ యోగా అండర్ 17 విభాగంలో బాపట్లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచాడన్నారు. జనవరిలో త్రిపురలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. క్రికెట్ అండర్ 19 విభాగంలో పి.హర్ష రాష్ట్రస్థాయి పోటీలకు, కరాటే అండర్ 17 విభాగంలో బి.సంతోష్ కుమార్ ఎంపికయ్యారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వాలంటీర్లను విస్మరించిన సర్కారు

- ఉద్యోగ భద్రత లేక అవస్థలు
- హామీ అమలు కోసం ఎదురు చూపులు
- పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎన్నికల లబ్ధి కోసం కూటమి పార్టీల పెద్దలు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలను ఇచ్చారు. దానిలో భాగంగానే వాలంటీర్లను తమ వైపునకు తిప్పుకునేందుకు వారికి సైతం హామీలను ఇచ్చింది. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా, గౌరవ వేతనం రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక వారికిచ్చిన హామీను మరిచి వాలంటీర్ వ్యవస్థను పక్కన పెట్టేసింది. 18 నెలలు గడుస్తున్నా వారిని పట్టించుకోవడమే మానేసింది. వారిని తిరిగి తీసుకునే ఆలోచనలోనే ప్రభుత్వం లేనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలు కోసం, తమ ఉద్యోగ భద్రతకై వాలంటీర్లు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే అప్పటి సిఎం జగన్ రెన్యువల్ చేయకపోవడంతో వాలంటీర్లు ఇప్పుడు ఉద్యోగాల్లో లేరని, ఎన్నికల సమయంలో 80 శాతం మంది వాలంటీర్లను జగన్ రాజీనామా చేయించారని కూటమి పెద్దలు చెప్పుకొస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఉన్న పంచాయతీల్లో 1271 గ్రామ సచివాలయాలు, పట్టణ, నగర పంచాయతీలు, నగరాల్లో గల 319 వార్డుల్లో 1,116 వార్డు సచివాలయాలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 50 కుటుంబాలకు ఒక గ్రామ వాలంటీర్‌ను, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 100 కుటుంబాలకు వార్డు వాలంటీర్లను నియమించారు. ఆయా కుటుంబాల పరిధిలో ప్రభుత్వం తరపున సేవలు అందించేవారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వీరి ద్వారా గత ప్రభుత్వం అమలు చేసింది.

కొనసాగిస్తామని ఎన్నికల హామీ

తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను

ఆందోళన చేస్తున్న వాలంటీర్లు (ఫైల్ ఫోటో)

కొనసాగిస్తామని, ఎవరూ రాజీనామాలు చేయొద్దని, అంతేకాకుండా ప్రభుత్వాన్ని స్థాపించిన తర్వాత వాలంటీర్లను కొనసాగిస్తూనే రూ.10 వేలు వేతనం ఇస్తామని ఎన్నికల ప్రచారం సందర్భంగా చంద్రబాబు చెప్పారు. అయితే అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటినా వీరిని కొనసాగింపుపై నేటికీ కూటమి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం చేయడంలో తాత్సారం చేస్తూనే ఉంది.

ప్రశ్నార్థకంగా వాలంటీర్ల భవిష్యత్

గత వైసిపి ప్రభుత్వ హయాంలో నియమించబడిన వాలంటీర్లను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేస్తూ వచ్చారు. అయితే ఎన్నికలకు ముందు హైకోర్టు ఆదేశాలతో వీరి కాల పరిమితిని రెన్యువల్ చేయలేదు. దీంతో వాలంటీనకల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం వీరికి ఎదురుచూపులే మిగిలాయి. గత ప్రభుత్వం కొంతమంది వాలంటీర్లను బలవంతంగా రాజీనామా చేయించింది. అయితే ఇందులో కొందరు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఇతర ఉపాధి మార్గాల వైపు వెళ్లిపోయారు. అయితే కొందరు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో పలువురు బలవంతంగా రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఉద్యోగ భద్రత కరువై...

వాలంటీర్ల వ్యవస్థలో 85 శాతం మంది గృహిణులే ఉన్నారు. దూరంగా వెళ్లి ఎటువంటి పనులు చేసుకోని వాళ్ళు ఇంటి వద్ద ఉంటూ స్థానికంగా వాలంటీర్లుగా పనిచేసేవారు. దీని ద్వారా కొంతైనా ఆసరా ఉండేదని, కుటుంబ పోషణకు ఉపయోగపడేదని పలువురు మహిళా వాలంటీర్లు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం తమను కొనసాగించడంపై నేటికీ స్పష్టత ఇవ్వకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి ఉపాధి కల్పించాలని వారు కోరుతున్నారు.

రాజకీయంగా వాడుకున్నారు

గత, ప్రస్తుత ప్రభుత్వాలు తమను రాజకీయాలకు వాడుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మా ద్వారా గత వైసిపి అమలు చేయించింది. ఎన్నికలలో లబ్ధి పొందడం కోసం కొనసాగిస్తామని కూటమి పెద్దలు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి.

-ప్రకాష్, వాలంటర్ల సంఘం నాయకులు, కాకినాడ

పోరాటం కొనసాగిస్తాం

ఎన్నికల ముందు హామీలు, ఎన్నికల తర్వాత వెన్నుపోటుకి వాలంటీర్లు బలయ్యారు. మా ఉపాధి కోసం ఊపిరి ఉన్నంత వరకూ పోరాడటం మినహా మరొక మార్గం లేదు. ఇప్పటికే అనేకసార్లు ఆందోళనలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలను అందజేశాం.

-వరుణ్, వాలంటర్ల సంఘం జిల్లా కన్వీనర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎన్నికలలో లబ్ధి కోసం కూటమి పార్టీలు వాలంటీర్లను తిరిగి నియమిస్తామని హామీ ఇచ్చింది. వారికి ఉద్యోగ భద్రత లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇంటి వద్ద ఉంటూ కాస్తో కూస్తో కొంత ఉపాధిని పొందేవారు. ప్రస్తుతం అది లేకుండా పోయింది. వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలి.

-చెక్కల రాజ్‌కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి-నిడదవోలు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల కోటాలో పెన్షన్లు అందించాలని పలువురు బాధితులు మంత్రి దుర్గేష్‌ను కోరారు. 22ఎ నిషేధిత జాబితా భూముల విషయమై ఆన్‌లైన్‌లో తలెత్తుతున్న సమస్యలను ప్రస్తావించారు. దీనిపై ఆర్‌డిఒ రాణి సుస్మిత, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సహకార సొసైటీల సమస్యతో పాటు ఇళ్ల పట్టాలకు సంబంధించిన సమస్యలు మంత్రి దృష్టికి రాగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. కొన్ని సమస్యలను అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

నగర పౌరుల భద్రత కోసం సిసి కెమెరాల వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ట్రాఫిక్, రవాణా, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనాలను గుర్తించేందుకు అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కూడళ్లలో ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రీడర్, రెడ్ లైట్ వయలేషన్ డిటెక్షన్ కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో వాటి కనెక్టివిటీ, పనితీరుపై చర్చించారు. వీటి ద్వారా ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, హెల్మెట్, సీట్ బెల్టు లేకుండా డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడడం, ట్రిపుల్ రైడింగ్‌పై ఆటోమెటిక్‌గా జరిమానా విధిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్లు నాయుడు, పి.శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ నబి, రవితేజ, ఆర్‌టిఒ అధికారులు పాల్గొన్నారు.

పిడింగొయ్యిలో అగర్వాల్ వైద్య శిబిరం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యాన శనివారం పిడింగొయ్యి గ్రామంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. శీతాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ప్రోగ్రామ్ ఆఫీసర్ హెచ్.శ్రీరామ్‌పవన్, స్కూల్ హెచ్‌ఎం పి.సుజాత పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న అగర్వాల్ సిబ్బంది

ధాన్యం కొనుగోలు వేగవంతం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

జిల్లాలో ఖరీఫ్ 2005 2006 ధాన్యం కొనుగోలు వేగంగా కొనసాగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ వై.మేఘాస్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 35,391 మంది రైతుల నుంచి 2,63,423.160 మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం విలువ రూ.601.79 కోట్లు కాగా ఇందులో రూ.540.08 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.61.71 కోట్లు జమ చేయనున్నట్లు వివరించారు. మొత్తం 212 ఆర్ఎస్‌కెలు ఉండగా, అందులో 208 కేంద్రాలు ప్రారంభించామన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కొరకు 49,138 ఎఫ్‌టిఒలు సృష్టించగా, 43,681 ద్వారా రైతులకు చెల్లింపులు పూర్తయ్యాయని, ఇంకా 5,457 చెల్లింపులకు సంబంధించి చర్యలు పురోగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు.

పాఠశాలకు మైక్ అందజేత

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత ప్రమాణాలతో కూడా విద్యను అందించాలని సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ అన్నారు. వాదాలకుంట పాఠశాలకు రూ.7 వేల విలువైన హ్యాండ్ మైకును అందించారు. అనంతరం సర్పంచ్ మణెమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. సర్పంచ్, ఆమె కుమారుడు మోహన్‌కు హెచ్‌ఎం ఇస్సాపూరి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. పి.ఈశ్వరి, కె.సత్య రమేష్, ఒ.భవ్యశ్రీ, ఎస్‌కె.షఫీ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నివాళి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా శనివారం ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం రాజ్యాంగ లక్ష్యాల పరిరక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. గోకవరం బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే భావజాలాలను నాటి, అవ్వృద్ధి చేస్తున్నది భారత రాజ్యాంగమే అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పవన్, నాయకులు ఎస్ఎస్.మూర్తి, కెఎస్‌వి.రామచంద్రరావు, బివిఎన్.పూర్ణిమరాజ్, పి.మురళి, వి.రాంబాబు, సోమేశ్వరరావు, జి.తాతారావు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి కమిషనర్ రాహుల్ మీనా పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, రీటా, మదర్సా అలీ, మాధవి, రామారావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అధ్యాపకులు పాల్గొన్నారు.



కొవ్వూలో నివాళి అర్పిస్తున్న ఎంఎల్‌ఎ వెంకటేశ్వరరావు

బిక్కవోలు అనపర్తి మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సబ్బెళ్ల కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ వారా కుమారి, ఇమ్మంది విజయ కుమారి పాల్గొన్నారు.

తాళ్లపూడి గజ్జరంలో సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు నివాళులర్పించారు. పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు. పైడిమెట్ట పాఠశాలలో హెచ్‌ఎం దున్నా దుర్గారావు ఘనంగా నివాళులర్పించిజ

ఉండ్రాజవరం దమ్మెన్ను పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి వి.రమేష్, ప్రసాద్, బొక్క మోహన్‌రావు, బూరుగుపల్లి రంగారావు, కానుబోయిన రాంబాబు, సిర్రా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నిడదవోలు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. చర్చి పేట, మార్కెట్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పర్తి సువర్ణ రాజు, ఉసురుమర్తి సూరి, ఉసురుమర్తి జాను బాబు, గుర్రం జేమ్స్, దిడ్ల శ్రీను, ఎలిపే వెంకన్న, ఎం.శేఖర్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేడవరపు భద్రందొర, చిన్నం మురళీకృష్ణ, శ్రీను, ఆంజనేయులు, టిడిపి నాయకులు కొమ్మిన వెంకటేశ్వరరావు, బండి వేణుగోపాలకృష్ణ, కరీం, సత్యభవాని, కౌసల్య, కాజా సత్యనారాయణ, రంగా రమేష్ శేషగిరి హాస్పటల్ అధినేత టి.కళ్యాణ చక్రవర్తి, చెట్టే రామకృష్ణ నివాళు లర్పించారు.

కొవ్వూరు 4వ వార్డులో ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టూమెన్ కమిటీ సభ్యులు కంఠమని

రాజమహేంద్రవరంలో నివాళి అర్పిస్తున్న టి.అరుణ్ తదితరులు

రామకృష్ణ, చైర్‌పర్సన్ భావన రత్నకు మారి, వేమగిరి వెంకట్రావు, సూరపని చిన్ని, పెనుమాక జయరాజు, కొప్పాక జవహర్, బొంత కిషోర్, వరిగేటి కాంత రాజు, కొక్కిరిపాటి వెంకటేష్, మాదిరెడ్డి సతీష్, బొడ్డు కేశవ్, బొండాడ సత్యనారాయణ, బొంతా శ్యామ్, రవి ప్రకాష్ పాల్గొన్నారు

గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతు పండు అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కె.శివరామకృష్ణ, సహాయ కార్యదర్శి ఎ.సింహాచలం, జి.బాబూరావు పాల్గొన్నారు.

పెరవలి కానూరులో సర్పంచ్ భావన మధు పూర్ణచంద్, అడ్వకేట్ వెన్నపు సుధాకర్, సొసైటీ అధ్యక్షుడు వాకలపూడి వీర్రాజు, బూరుగుపల్లి రాజు, మాస్టర్ నవీన్ కుమార్, అనపర్తి పాపారావు, జనసేన నాయకులు కోల సీతమ్మ నాయుడు, అంకిరెడ్డి ప్రసాద్ నివాళులర్పించారు. పెరవలి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేను, చల్లాబత్తుల సత్యనారాయణ, సిర్రా రాజు, నల్లి రమేష్ బాబు, బద్దా జాన్, కప్పల ఇశ్రాయిల్, గూడపాటి వెంకటేశ్వర్లు, తాడేపల్లి సుందరరావు, వనుం కొండయ్య, ప్రత్తి రమేష్, మోర్త చింతరాజు పాల్గొన్నారు.

నిడదవోలు బులెటిన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నిడదవోలు

తొలిసారి నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన బులెటిన్‌ను రూపొందించామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి దుర్గేష్ మాట్లాడారు. ప్రధాని మోదీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అనుసంధానంగా రాష్ట్రంలో సిఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర-2047 ఏర్పాటు చేసి సంబంధిత లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తున్నారన్నారు. పి4లో భాగంగా మూడు నెలల క్రితం స్వర్ణ నిడదవోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, అందులో భాగంగా ప్రతినెలా ఏయే కార్యక్రమాలు చేస్తున్నామనే అంశంపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రొఫెషనల్ టీమ్ బులెటిన్ అందిస్తున్నారన్నారు. ఈ సందర్భగా సంబంధిత బులెటిన్ బ్రోచర్‌ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. అధునాతన టెక్నాలజీని ఉపయోగించి వెబ్ సైట్‌ను రూపొందించామని, త్వరలోనే అది పబ్లిక్ డొమైన్‌లో పెడతామని అయన తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిడదవోలులో ఈ తరహా వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

అపరాల సాగుతో రైతులకు లాభం

ప్రజాశక్తి-కొవ్వూరు

అపరాల సాగు ద్వారా రైతులకు వివిధ రకాల మేలు చేకూరడమే కాక లాభదాయకమని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు సూచించారు. కొవ్వూరు లిటరరీ క్లబ్‌లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ మిషన్ రైతులకు అపరాల సాగుపై శిక్షణ, అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవరావు మాట్లాడుతూ అపరాలు మంచి న్యూట్రిషన్ ఫుడ్ అని అన్నారు. ప్రతి మండలంలో ఎంఎఫ్ఎస్ఎన్ఎం క్లస్టర్స్ ఏర్పాటు చేసి మినుములు పెసలు అపరాల సాగును ప్రోత్సహిస్తామన్నారు. విత్తనాలు, పురుగు మందులు సబ్సిడీపై అందిస్తామన్నారు. ఎడిఎ సిహెచ్.శ్రీనివాస్, రవీంద్ర కుమార్, మాధవరావు, మాణిక్యాలరావు, శ్రీనివాస్‌రావు, రాజేంద్రప్రసాద్, ఎం.శ్రీనివాస్, నిర్మల కుమారి పాలొ్గన్నారు.

కార్టూ'నిజం'

రోడ్డు నిర్మాణ పనుల ఆకస్మిక పరిశీలన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నిర్మాణాల నాణ్యతలో రాజీ పడకుండా, అభివృద్ధి పథంలో వెనకడుగు వేయనిది తమ ప్రభుత్వమనిరాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. శనివారం మండలంలోని చివటంలో కొనసాగుతున్న ప్రధాన రహదారి సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూడాలని, విద్యుత్ లైన్‌లు, అక్రమ నిర్మాణాలను తొలగించే విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. స్థానిక దుకాణదారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనుల్లో అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల నిడదవోలు ఎఎంసి చైర్మన్ గాలింకి జిన్నాబాబు, టిడిపి మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ, చివటం ఎంపిటిసి వేముల వెంకట సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షుడు ముళ్ళపూడి చిన్న, వెంకట పాండురంగారావు, బూరుగుపల్లి శ్రీనివాస్, ఎన్.ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రజలు, అధికారులతో మాట్లాడుతున్న శేషారావు

కార్యక్రమంలో పాల్గొన్న ఆదర్శ యాజమాన్యం

ఆదర్శలో ఫ్రెషర్స్‌కు స్వాగత వేదిక

ప్రజాశక్తి-గోకవరం

ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నూతనంగా చేరిన విద్యార్థులకు శనివారం సీనియర్ విద్యార్థులు స్వాగత వేదిక నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్మన్, ఎండి చిట్టూరి శివరామకృష్ణ పాల్గొన్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాథరావు తెలిపారు. ఆదర్శలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయలు, ప్రతిభావంతులైన అధ్యాపక బృందం ఉందని, ఆధునిక లేబరేటరీ సౌకర్యం విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయం ఉన్నాయని, వాటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. పూర్వ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రశంసించారు. డైరెక్టర్ డాక్టర్ హారిక మాట్లాడుతూ సీనియర్స్ జూనియర్స్‌తో జరిగే ఇంట్రాక్షన్ జీవితంలో మర్చిపోలేనిదని వారి అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. చైర్మన్ కనకరాజు, వైస్ ప్రిన్సిపల్ సుజిని, కామేష్, డాక్టర్ పైడిరాజు, ప్రేమ్ కుమార్ సంకీర్తన, దీప్తి, ప్రీతి, శిరీష, డాక్టర్ గణేష్, డాక్టర్ పవన్ అమరేంద్రబాబు పాల్గొన్నారు.

దేవస్థాన ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-పెరవలి

పెరవలిలోని కేశవస్వామి, విశ్వేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్లు, ధర్మకర్తలు శనివారం అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కేశవ స్వామి దేవస్థానం చైర్మన్‌గా బట్న రవిబాబు, శ్రీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా తాతోలు సత్యనారాయణ, బోర్డు సభ్యులతో ఇఒ పి.మహేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. అతికాల శ్రీను, పిప్పర రవి, బొడ్డు రామాంజనేయులు, మానికిరెడ్డి మురళీకృష్ణ, వీరవల్లి శ్రీను, పంపన మావుళ్లు, సలాది శ్రీహరి, నాగిరెడ్డి నాగేశ్వరావు, నాగిరెడ్డి ప్రసాద్, కందిబోయిన నరేష్, ఎంపిటిసి రాపాక ప్రమీల పాల్గొన్నారు.

హాస్టల్ బాలికలకు దుప్పట్లు, పరుపుల పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో 40 మంది బాలికలకు అమెన్ ట్రస్ట్ ఆధ్వర్యాన శనివారం దుప్పట్లు, పరుపులను ఉచితంగా అందజేశారు. యాదవోలు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ హరి చందన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో రక్తహీనతను నివారించుకోవచ్చని, సమయానికి నిద్రించడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. అమెన్ ట్రస్ట్ చైర్మన్ ఇవాంజిల్, ఎంపిహెచ్ఇఒ టి.నాగరాజు మాట్లాడారు. హెచ్‌పిజి రమ్య, ఎంపిహెచ్‌ఎ తులసి, ఆనంద్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంచుతున్న సభ్యులు

నేరాలు ఘోరాలు

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం భూపాలపట్నంలో శుక్రవారం అర్ధరాత్రి దారుణ హత్య చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఇద్దరి మధ్య వ్యక్తిగత కక్షలే ఈ హత్యకు దారి తీశాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... భూపాలపట్నంకు చెందిన కాకర అప్పన్న (48)కు అదే గ్రామానికి చెందిన పూల రాజిబాబు మధ్య వ్యక్తిగత కక్షలు ఉన్నాయి. శుక్రవారం రాత్రి అప్పన్న రక్తపు గాయాలతో రోడ్డు పక్కన కాలువలో పడి ఉన్నాడు. అటుగా వెళ్తున్న వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి సిఐ వైఅర్‌కె శ్రీనివాస్, కిర్లంపూడి, జగ్గంపేట ఎస్‌ఐలు సతీష్, రఘునాధరావు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోలీసు జాగిలాలను రప్పించి విచారించగా జాగిలం రాజిబాబు ఇంటి వైపుకు వెళ్ళాయి. దీంతో ఒంటరిగా వస్తున్న అప్పన్నను రాజిబాబు దాడి చేసి హత్యచేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసును సిఐ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రి తరలించారు. కేసు విచారణ జరుగుతుందని, ఇంకా ఎవరిని అదుపులోకి తీసుకోలేదని సిఐ తెలిపారు.

2,700 లీటర్ల డీజిల్ స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

యానాం నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న 2,700 లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకుని రవాణా చేస్తున్న రెండు వాహనాలతోపాటు, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు కోరంగి ఎస్‌ఐ పి.సత్యనారాయణ తెలిపారు. ఆటోలో 700 లీటర్ల డీజిల్ తరలిస్తున్న కాకినాడకు చెందిన వ్యక్తిపైనా, బొలెరో వ్యాన్‌పై 2,000 లీటర్ల డీజిల్ ఆయిల్ తరలిస్తున్న యానాంకు చెందిన వ్యక్తిపై కేసులు నమోదు చేశామన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కరప

చొల్లంగి బ్రిడ్జి వద్ద శుక్రవారం ఒక గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కాకినాడ రూరల్ పగడాలపేటకు చెందిన చోడిపల్లి చంద్రరావు (72) చేపల వేటకు వెళుతుంటాడు. సాయంత్రం సుమారు 4 గంటలకు ఇంటి నుంచి చొల్లంగి వంతెన వైపునకు వెళ్తుండగా ఉప్పలంక సరళ రైస్ మిల్లు సుమారు 6 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. అతనిని 108 అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. శనివారం మృతుని కోడలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్‌ఐ సూరిబాబు తెలిపారు.

పేకాడుతున్న వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని రెండుచోట్ల పేకాడుతున్న వారిని అరెస్టు చసినట్టు ఎస్‌ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉసులుమర్రు పరిధిలో పేకాడుతున్న నలుగురిని పట్టుకొని వారి వద్ద నుంచి రూ.4,170 నగదు, ఖండవల్లిలో పేకాడుతున్న 10 మందిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ.20,010 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

గంజాయి స్వాధీనం : మహిళ అరెస్టు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సీతానగరం పోలీసులు గంజాయి రవాణా చేస్తున్న ఒక మహిళను అరెస్టు చేశారు. ఆమె నుంచి రూ.50 వేల విలువైన 7.23 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ డి.రామ్ కుమార్ తెలిపారు. ఆమెను మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందిన హబీబా ఖాన్‌గా గుర్తించారు. ఆమెను కోర్టులో హాజరు పరచగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు ఆరు రోజులు రిమాండ్ నిమిత్తం తరలించినట్టు తెలిపారు.

హసన్‌బాద సర్పంచ్‌కు మాతృ వియోగం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్‌బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు తల్లి నాగిరెడ్డి నాగమణి (76) వృద్ధాప్యంతో శనివారం మరణించారు. ఈమె ద్రాక్షారామం నాటక కళా పరిషత్ పూర్వపు అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ భార్య. శనివారం ఉదయం హసన్ బాద గ్రామంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. మాతృవియోగం కలిగిన సర్పంచ్ సతీష్‌రావును మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు చింతపల్లి వీరభద్రరావు, ఆకేటి శ్రీకృష్ణ, వాద్రేవు వెంకటరావు, పుల్లెల రామమూర్తి, వార్డు సభ్యులు గ్రామస్థులు తదితరులు పరామర్శించారు

రోడ్డు గుంతల పూడ్చివేత

ప్రజాశక్తి-కడియం

కడియం గ్రామానికి చెందిన పేరూరి రాము హైస్కూల్ రోడ్డులో ప్రమాదకర గుంతలను స్వయంగా పూడ్చివేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ప్రతిరోజూ నడిచే రోడ్డుపై గుంతలు దాటుకుని వెళ్లడం, జరిగే ప్రమాదాలు చూడడం అందరికీ పరిపాటి. కానీ దాన్ని తన వంతు సరిచేయాలనే బాధ్యత రాము తీసుకున్నారు. కాంక్రీట్‌తో గుంతలు నింపిరహదారిపై తరచూ ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను కొంత మేర తొలగించే ప్రయత్నం చేశాడు.

టిడిపి నేత చినస్వామికి పరామర్శ

ప్రజాశక్తి - కొత్తపేట

మాతృ వియోగంతో బాధపడుతున్న టిడిపి నాయకులు ముత్యాల చిన స్వామిని, కుటుంబ సభ్యులను మాజీ జెడ్‌పిటిసి ధర్నాల రామకృష్ణ పరామర్శించారు. చిన్న స్వామి మాతృమూర్తి ముత్యాల తులసి కృష్ణవేణి ఇటీవల మృతి చెందారు. కొత్తపేట పూర్వపు సమితి కో ఆప్షన్ సభ్యులుగా, పంచాయతీ వార్డు మెంబర్‌గా ఆమె పనిచేశారు. ఆమె మృతికి ధర్నాల రామకృష్ణ, గుబ్బలమూర్తి సంతాపం తెలియజేశారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక అంబేద్కర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక చైతన్య పౌల్ట్రీ ఫారం కాంప్లెక్స్ వద్ద పౌల్ట్రీ ఫారం యజమాని గొర్రిపాటి చందు చేతుల మీదుగా పేదలకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారామయ్య, సేవా సంస్థ అధ్యక్షులు మారే కన్నబాబు, కార్యదర్శి పిల్లి నూకరాజు, మణికుమార్, రేగి సోనీ, మక్కా లోవరాజు పాల్గొన్నారు.

ఊరించి..ఉసూరునిపించి...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలో గత వారంలో చేపట్టిన పర్యటన మెట్టరైతులను ఊరించి ఉసూరు మనిపించింది. భూగర్భ జలాలు అట్టడుగునకు చేరిన జాబితాలో జిల్లాకు 3వ స్థానం లభించిన విషయం విదితమే. డెల్టా రైతుల సంగతి ఎలా ఉన్నా... జిల్లాలో మెట్ట రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే సగంలో నిలిచిపోయిన ఎత్తిపోతల పథకాలకు నిధులు విదిలించి జలవనరులపై ఆశాజనకమైన ప్రకటన చేస్తారని రైతన్నలు ఆశించారు. రైతన్నా మీకోసం పేరుతో నిర్వహించిన కార్యక్రమం రైతుల సంగతి ఎలా ఉన్నా టిడిపి ప్రచార యావకు దర్పణం పట్టింది. కార్యక్రమం ఆద్యంతం ఎంపిక చేసిన రైతులతో అధికార యంత్రాంగం ఇచ్చిన స్క్రిప్టును కొంత మంది అప్పజెప్పేశారు. ఎంఎల్ఎ మరో అడుగు ముందుకు వేసి ముఖ్యమంత్రిని మహానుభావుడు అంటూ కీర్తించారు. తన నియోజకవర్గంలో కీలకమైన తాడిపూడి లిఫ్ట్-5 కాలువ పనులు పూర్తి చేయాలని గానీ, ఎర్రకాలువ ముంపు నుంచి రైతులను కాపాడాలని గానీ కోరకపోవటం ఆయన చిత్తశుద్ధికి దర్పణం పట్టింది. ఈ రెండింటితోపాటు చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తే ఈ రెండింటి కింద 2 లక్షల ఎకరాలకు నీరందించే అవకాశం ఉన్నా ఎంఎల్ఎ అడిగే ధైర్యం చేయలేకపోయారు. సిఎం చంద్రబాబు ఎప్పటిలానే తన స్టైల్‌లో పంచవర్ష ప్రణాళిక పేరుతో రైతులకు మాటలతో లాభాల పంట పడించారు. అనంతరం సభను మమ అనిపించి కార్యకర్తలతోసమావేశమై వచ్చిన దారిన వెనుతిరిగారు.

భయపెడుతున్న స్క్రబ్ టైఫస్

స్క్రబ్ టైఫస్ వ్యాధి ఉమ్మడి జిల్లా వాసులను భయభ్రాంతులకు గురి చేస్తోంది. ఇప్పటికే కాకినాడ జిల్లాలో పదుల సంఖ్యలో వెలుగులోకి వచ్చి రోగులు చికిత్స పొందుతున్న విషయం విధితమే. కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాలో అసలు కేసులే లేవంటూ వైద్య శాఖ అధికారులు గుప్పిస్తున్న ప్రకటనలపై బిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరీక్షలకు కేవలం కాకినాడ జిజిహెచ్‌లో మాత్రమే ఆర్‌టిపిసిఆర్, విఆర్‌డిఎల్ పరీక్షలు చేస్తున్నారు. అక్కడ వ్యాధిని గుర్తించి సేవలందిస్తున్నారు. మిగిలిన రెండు జిల్లాలో ఈ సేవలు లేకపోవటంతో తాత్కాలిక ఉపశమన మాత్రలు అందజేసి వెనక్కి పంపిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఈ రెండు జిల్లాల్లోనూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పిటిఎంల పేరుతో ప్రచార ఆర్భాటం

పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్విహించిన కార్యాక్రమాలకు ప్రచార ఆర్భాటానికి వేదికలా మారాయి. కేరళ రాష్ట్రంలో ఈ కార్యక్రమం ద్వారా అక్కడి ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి దిశగా అడుగులు వేయించింది. దీంతో అక్కడ నాణ్యమైన విద్య అందరికీ అందించేలా పరస్పర సహకారం ఊతమందించింది. రాష్ట్రంలో ఈ కమిటీల్లో రాజకీయ జోక్యం పెరిగిందని ఇప్పటికే విమర్శలు వెల్లువెత్తినవిషయం విదితమే. తాజాగా మరో అడుగులు ముందుకు వేడుకలను సైతం నిర్వహించారు. పాఠశాలల్లో

సమస్యలు గానీ, ఆ సమస్యలు పరిష్కారాలకు గానీ ఎటువంటి చర్చలు నిర్వహించకపోవడం అధికార యంత్రాంగం చిత్తశుద్దిని దర్పణం పడుతోంది. ప్రజాప్రతినిధులైనా ఆ దిశగా చొరవ చూపకపోతే ప్రచార సంగతి ఎలా ఉన్నా తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ధాన్యం రైతుల్లో వాతావ'రణం'

వరుస తుపాన్ల నేపథ్యంలో అన్నదాతల గుండెల్లో రైళ్లు పరిగెట్టాయి. గత నెలలో మొంథా తుపాను నష్టాలలో ముంచేసిన విషయం విదితమే. తాజాగా ఈ వారంలో దిత్వా తుపాను రైతన్న వెన్ను విరిచింది. వర్షాలు, మరోవైపు వాతావరణం చల్లగా ఉండటంతో ధాన్యంలో తేమశాతం తగ్గకపోవటంతో రైతు సేవా కేంద్రాల్లో రైతులకు చుక్కెదురైంది. దీంతో గతి లేని పరిస్థితుల్లో అన్నదాతలు వ్యాపారులకు విక్రయించక తప్పలేదు. బస్తాకు రూ.200 చొప్పున నష్టపోయామని ఎకరాలకు 30 బస్తాకు గాను రూ.6000 చొప్పున మద్దతు ధరకు తగ్గువగా విక్రయించామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల రీత్యా తేమ శాతం నిబంధనలలో మార్పులు తీసుకురావాలని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మొగలికుదురు వాసులు

మొగలికుదురులోనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

మొగలికుదురు పరిసర ప్రాంతాలలోనే తమకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద శనివారం తహశీల్దార్ పి.సునీల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. 2022లో మొగలి కుదురు కి చెందిన 72 మందికి సుదూర ప్రాంతమైన ఈదరాడలో ఇళ్ల పట్టాలిచ్చారని, అప్పట్లో వాటిని తిరస్కరించి తిరిగి ఇచ్చేశామన్నారు. ప్రభుత్వము ప్రస్తుతం తాజాగా పట్టాలు ఇస్తామని చెబుతున్న దృష్ట్యా తమకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. గ్రామస్తుల ఇబ్బందులను నగరం ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, జాలెం శ్రీనివాస రాజాలు రెవెన్యూ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ ఇబ్రహీమ్, విఆర్‌ఒ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

3వ వార్డులో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న మూడో వార్డులో రోడ్డు శనివారం నిర్మాణం చేపట్టారు. రోడ్డు పనులను మున్సిపల్ కౌన్సిలర్ అంకం శ్రీను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలతో మూడో వార్డులో రోడ్డు నిర్మాణానికి రూ.10.59 లక్షలు నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఆ నిధులతో గ్రావెల్ రోడ్డును పూర్తి చేశామన్నారు. నిధులు మంజూరు చేసి రోడ్డు సమస్య పరిష్కరించి నందుకు మంత్రి సుభాష్‌కు కౌన్సిలర్ శ్రీను కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు సమస్య పరిష్కారం పట్ల మూడో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

డిప్యూటీ ఎంపిడిఓగా శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-కడియం

సచివాలయాల డిప్యూటీ ఎంపిడిఒగా సూరంపూడి శ్యామ్‌ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఎంపిడిఒ కె.రమేష్‌కు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఈయన సర్వీస్ అంతా ఇప్పటి వరకూ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో సాగింది. కొత్తపేట ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ప్రమోషన్‌పై ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడియం మండల పరిధిలోని 27 గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టే సేవలను సక్రమంగా అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

విద్యార్థికి చెక్కు అందజేస్తున్న రమణారావు

విద్యతోనే అభివృద్ధి

ప్రజాశక్తి - అమలాపురం

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాదని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు. కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ రామస్వామితోటకు చెందిన నల్లా దినేష్ కుమార్ కుమారుడు నల్లా వీర మనోహర్ ఆరవ తరగతి కాట్రేనికోన శ్రీవాణి స్కూల్లోలో చదువుతున్నాడు. చదువు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న రమణారావు వీర మనోహర్ చదువు కొనసాగించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో వీర మనోహర్ చదువు కొనసాగించేందుకు రమణారావు రూ.15 వేల చెక్కును తల్లి నల్లా మహాలక్ష్మికి ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేశారు. చదువును ప్రోత్సహిస్తున్న రమణారావుకు వీర మనోహర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పినిపే జయరాజ్, నక్కా సంపత్, సరెళ్ల రామకృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో మాట్లాడుతున్న సర్పంచ్ సునీత

బండారులంకలో వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంక శనివారం జడ్‌పిహెచ్ఎస్ భవిత స్కూల్ నందు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్ఎల్‌వి బాలా అధ్యక్షతన భవిత స్కూల్ ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, పులపా ధరణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డివైఇఒ జి సూర్య ప్రకాష్, ఎంఇఒ ఎస్ దుర్గాదేవి, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సిహెచ్ ఆచార్యులు హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ వికలాంగులు ప్రభుత్వం నుంచి నుంచి వచ్చే స్కీమ్స్, పిల్లల పట్ల తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు, డాన్స్ పోటీల్లో పాల్గొన్న పిల్లలకు మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవగుప్తం గ్రామానికి చెందిన కడలి వీర వెంకట సత్యనారాయణ(రాజు), భవిత స్కూల్ పిల్లలకు రూ10 వేలు విలువచేసే వాటర్ డిస్పెన్సర్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ సిఆర్‌పిలు, వికలాంగ పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న డానియల్ పాల్ తదితరులు

ఘనంగా ఐక్య క్రిస్మస్

ప్రజాశక్తి - రావులపాలెం

ఫెయిత్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో శనివారం కొత్తపేట రీజినల్ ఐక్య క్రిస్మస్ ఘనంగా స్థానిక హోలీ టెంపుల్ లో రీజనల్ ఐక్య క్రిష్టమస్ వేడుకలకు మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి హాజరయ్యారు. క్రిసమస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ డానియల్ పాల్,సెక్రటరీ బిషప్ డాక్టర్ సిహెచ్.ధనరాజు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కర్రి నాగిరెడ్డి, సర్పంచ్ మట్టా బాబ్జీ తదితరులు పాల్గొన్నారు. **కడియం:** మండలం లోని జేగురుపాడు బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో బెత్లెహేము స్త్రీల క్రిస్మస్ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్టాలిన్‌ను సత్కరించారు. బైబిల్ మిషన్ సెక్రటరీ కె.ప్రసన్న కుమారి, కె.ఎస్తేరు దేవదాస్, సాక శాంత కుమారి, డాక్టర్ సాకా మహిమ రాజు పాల్గొన్నారు.

80 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తాడిపర్రులో మోండలీజ్ కంపెనీ సాయంతో ఆఫ్రో, ఏలూరు గుడ్ సమరిటన్ కాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తాడిపర్రు, తీపర్రు, ఉండ్రాజవరం, వెలగదుర్రు, మోర్త, పాలంగి, దమ్మెన్ను గ్రామాల నుంచి 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, ఎ.సూరిబాబు, ఎన్.సత్యనారాయణ, ఫీల్డ్ ట్రైనర్లు జి.డానీ, కె.గంగారత్నం, బి.రవితేజ, ఎం.భూకయ్య, గుడ్ సమరిటన్ హాస్పిటల్ డాక్టర్ మౌనిక, పిఆర్‌ఒ వినీల్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థినులకు యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ పంపిణీ

దాతల సాయంతో టెన్త్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

యుటిఎఫ్‌చే ముద్రించబడిన టెన్త్ స్టడీమెటీరియల్‌ను మండల పరిధిలోని పలు పాఠశాల లలోవిద్యార్థులకు శనివారం దాతల సాయంతో పంపిణీచేశారు. కొత్తపేట బాలికోన్నత పాఠశాలలో గుత్తుల శ్రీనివాస రావు గురువు బొక్కా సూర్యనారాయణ పేరున గర్ల్స్‌హాస్టల్ విద్యార్థినులకు టెన్త్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. అలాగే చప్పిడివారిపాలెం ఉన్నత పాఠశాలలో నెల్లి నేతాజీ సౌజన్యంతో 72 మంది టెన్త్ విద్యార్థులకు, తొత్తుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భాస్కర శాస్త్రి గారిచే ఆ పాఠశాల టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేవారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ఇత్ములు జిల్లా కార్యవర్గ సభ్యులు వెలిశెట్టి మురళి, మండల అధ్యక్ష కార్యదర్శులు, విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా పోలీస్ కార్యాలయంలో 63వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌పి రాహుల్ మీనా మాట్లాడుతూ హోం గార్డులు నిబద్ధత, అంకితభావానికి ప్రతీకలని తెలిపారు. హోంగార్డులు ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, కమ్యూనిటీ పోలీసింగ్, అత్యవసర సమయాల్లో సహాయక చర్యలు వంటి అనేక విభాగాల్లో కీలకంగా సేవలందిస్తున్నారని అన్నారు. హోంగార్డుల సంక్షేమానికి పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తోందని, వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్‌పి హోంగార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పెరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలం దించిన సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఎవిఆర్‌పిబి.ప్రసాద్, డిఎస్‌పి టిఎస్‌ఆర్.కె.ప్రసాద్, డిసిఆర్‌బి సిఐ మురళీకృష్ణ, ఆర్‌ఐ కోటేశ్వరరావు, ఆర్‌ఐ బ్రహ్మానందం, అమలాపురం సిఐ పి.వీరబాబు, ఇతర పోలీసులు, హోంగార్డులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హోంగార్డులను అభినందిస్తున్న ఎస్‌పి

వల్లభునికి రూ.2.22 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభస్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.2.22 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,34,140, అన్నదాన విరాళాల ద్వారా రూ.64,141, కేశఖండన ద్వారా రూ.5,640, తులాభారం ద్వారా రూ.500, లడ్డు ప్రసాద్ ద్వారా రూ.17,595 వెరసి రూ.2,22,016 ఆదాయం సమకూరిందని వెల్లడించారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య, సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయానికి సోలార్ ప్లాంట్ అందజేత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలిలో ఉమా కమండలేశ్వర స్వామి ఆలయా నికి గ్రామానికి చెందిన ర్యాలి సుబ్బా రావు జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మీ మాణిక్యాంబ, కుటుంబ సభ్యులు రూ. లక్షా 50 వేలు విలువచేసి త్రీ కెవి సోలార్ రూట్‌టాప్ పవర్ సిస్టమ్‌ను ఇఒ అధికారి భాగవతుల వెంకట రమణ మూర్తికి శనివారం అందజేశారు. వీరికి స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు.

కోట సత్తెమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

తిమ్మరాజుపాలెంలో కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో శనివారం తిరునాళ్ల ఉత్సవాల సందర్భంగా నిడదవోలు ఆర్యవైశ్య సంఘం అమ్మవారికి సారె సమర్పించారు. వి.హరిసూర్య ప్రకాష్, ఇఒ దేవులపల్లి రవి, శంకర్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

హుస్సేన్‌పురం పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు గ్రామ టిడిపి అధ్యక్షుడు చల్లా బుజ్జి చెప్పారు. శనివారం ఆయన విలేక రులతో మాట్లాడారు.

CHANGE OF NAME
My old name is **PUDI PUSHPA.** My new name and changed name is **KATARI PUSHPA.** Since today onwards, lam being called as **KATARI PUSHPA.**
KATARI PUSHPA
D.No. 85-51-52, My Home Apartment, Flat No.C-2, 2nd Street, Model Colony, V.L.Puram, Rajamahendravaram - 533101, E.G.District. Cell: 9492422266

మహారాజశ్రీ రామచంద్రపురం 13వ అదనపు జిల్లా జడ్జి
A.S.No.131/2024
Between:-
బొగ్గవరపు సూర్యనారాయణ ...అపిలెంట్
మరియు
బొగ్గవరపు శ్రీరామం మరియు అదర్స్ ...రెస్పాండెంట్స్
R10. బొగ్గవరపు సత్యన్నారాయణ మూర్తి తండ్రి(లేట్) సత్యన్నారాయణ, వయసు 58, హిందు, C/o. బొగ్గవరపు శ్రీరామం, డోర్‌నెం. 5-77, తాపేశ్వరం, మండపేట మండలం.
పై నెంబరులో 10వ రెస్పాండెంట్‌కు కోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపిన అందుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు సమన్లు నిమిత్తం కోర్టువారు పత్రికా ప్రకటన ద్వారా హాజరు కావలసినదిగా **18-12-2025** ఉదయం **10.30 గం॥లకు** కోర్టువారి ఎదురుగా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరు అవ్వగలరు అట్లుకానిచో మీకు పరోక్షంగా నిర్ణయంను కోర్టువారు తీసుకొనగలరు అని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టువారి అనుమతితో)
సాలగ్రామ శ్రీనివాస సుబ్రహ్మణ్యం
నందిక కళ్యాణి
రామచంద్రపురం అడ్వకేట్స్,రామచంద్రపురం
ది.5-12-2025 సెల్.9908854154

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు కాకినాడ
M.V.O.P.No.138/2024
Between:-
కొల్లు రాజ్యలక్ష్మి ...పిటిషనర్
మరియు
సిగటాపు దుర్గ ప్రసాద్ వగైరాలు ...రెస్పాండెంట్స్
R2. లక్ష్య ట్రేడర్స్ and లాజిస్టిక్స్ Rep by మురళిశెట్టి నాగప్రసాద్ వయస్సు 40 సం॥లు, లాల్ బహుదూర్ శాస్త్రి స్ట్రీట్ అశోక్‌నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా, వ్యాన్ యజమాని బెరింగ్ నెం.AP16TS 0001
పై నంబర్ పిటిషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా సమన్లు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు సమన్లు అమలు నిమిత్తం **ది.09-12-2025** వ తేదిన వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో పై పిటిషను మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(By Court Order)
K.V.Bhadra Rao
K.Srivani
K.S.Chandra Rao
Advocates, Kakinada
Cell. 9440177063

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No.88/2025 I.A.No.603/2025
Between:-
Dangeti Srinivasa Rao ...Plaintiff
And
Satyam Srinivas S/o. Satyam Satyanarayana, Hindu, Age.52 years, Resident of D.No.4-59/1, Pathuri Street, Diwancheravu, Rajahmundry JCJ. ...Defendant
పై నంబరు దావాలో డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు.కావున **ది.12-12-2025 సం॥రం తేదీ ఉదయం10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
B.S.శ్రీనివాస్
రాజమండ్రి అడ్వకేట్
ది.05-12-2025 రాజమండ్రి

పాస్‌పోర్టు పడిపోయినది
బొంతు ఇందిర, భర్త: బొంతు కొండయ్య, డోర్ నెం.6-109, త్యాజంపూడి గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా, అను నేను ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా **పాస్‌పోర్ట్ నెం.G0417196,** 2006వ సంవత్సరంలో పోయినది. అప్పుడు ఎంత వెతికిన దొరకలేదు. మరలా 2013లో కొత్త పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోగా కొత్తగా వచ్చిన ఆధార్ ఐడితో నాకు **పాస్‌పోర్ట్ నెం.K9236471**తో కొత్త పాస్‌పోర్ట్ జారీచేసినారు. నేను ఈ **పాస్‌పోర్ట్ నెం.K9236471**తో సుమారు 10 సంవత్సరాలు ఇతర దేశాలలో పని చేసినాను. ఇప్పుడు మరలా **పాస్‌పోర్ట్ నెం.K9236471** గడువు ముగియడంతో రెన్యూవల్ కోసం భీమవరం పాస్‌పోర్ట్ ఆఫీస్‌కు వెళ్ళినప్పుడు అక్కడ వారికి 2006లో ఆధార్ ఐడి లేకుండా జారీ చేసిన **పాస్‌పోర్ట్ నెం.G0417196** చూపించుచున్నది. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా **పాస్‌పోర్ట్ నెం.G0417196** గల పాస్‌పోర్ట్ 2006 లోనే పోయినది. నేను **పాస్‌పోర్ట్ నెం.K9236471** ను రెన్యూవల్ చేయించుకొనుచున్నాను. వీటిపై అన్ని చట్టరీత్యా చర్యలకు నేను బాధ్యురాలిని అవుదును.

In the Court of the VII Additional district and Sessions Judge at Peddapuram
O.P.No.228/2025
Between:-
Putcha Manikanta Reddy @ Mark kumar Reddy ...Petitioner
and
Putcha (Padala) Praharsha @ Angel Vimala ...Respondent
To.
Putcha(Padala) Praharsha @ Angel Vimala W/o.Putcha Manikanta Reddy @ Mark kumar Reddy D/o. Padala Durga Reddy, Age 26 years R/o.D.No.3-164/1, Cheediga, Kakinada Rural(M) Kakinada district.
పై నెంబరు కేసులో పిటీషనరు తన భార్య అయిన మీపై కాపురమునకు రమ్మని పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టువారి ద్వారా మీకు నోటీసు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావునా శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.23-12-2025** తేదికి వాయిదా వేసినారు మీరు ఆరోజు ఉదయం **గం10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం
Relangi Venkata Ramana
Advocate, Kakinada.
Cell.7013306375

వేలం ప్రకటన
మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి (సీనియర్ డివిజన్) కోర్టులో
E.P. No. 66/2023
O.S. No. 158/2010
Between:
Bathula Venkata Lakshmi, W/o. Balarama Krishna, Syamala Nagar, Rajamahendravaram ...DHr
AND
Karri Nukaraju, S/o. Venkata Rao, Kamarajupeta, Gokavaram Mandal, RJCJC. ...JDr
యీ దిగువ షెడ్యూలు దాఖలా JDr తాలూకు స్థిరాస్తి యిస్తిహారు షరతులకు లోబడి **దివి. 24-12-2025 సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30** లగాయితు పై కోర్టులో శ్రీ కోర్టు వారిచే వేలం వేయబడును. వేలం పాట వివరములు మొదలగు సంజాయిషీ కావలసిన వారు DHr గారి తరపు అడ్వకేటు గారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.
SCHEDULE
East Godavari District, Gokavaram Mandal, Sudikonda Village, zeroity land R.S. No. 77 an extent of Ac. 0.79 cents in full extent of Ac. 6.62 cents bounded by:
EAST: Land of Kokkirala Durga Prasad.
SOUTH: Land of Kokkirala Ramalakshmi.
WEST: Land of Pendreddy Suryanarayana.
NORTH: Puntha.
Ac. 0.79 cents DHr Value: Rs. 2,00,000/-
JDr's Value: Not given
Amin Value as per test report: Rs. 19,75,000/-
SRO Value: Rs. 7,90,000/-
సిహెచ్.ప్రభాకరరావు
Rajamahendravaram Advocate for DHr
Dt: 07-11-2025 రాజమండ్రి